# ఘనంగా సింగరేణి ఆవిర్భావ దినోత్సవం

- శ్రీరాంపూర్, మందమర్రి, బెల్లంపల్లి ఏరియాల్లో ఘనంగా వేడుకలు

శ్రీరాంపూర్ ఓసీపీపై కేక్ కట్ చేస్తున్న జీఎం సంజీవరెడ్డి

మందమర్రిలో పతాకాన్ని ఆవిష్కరిస్తున్న జీఎం మనోహర్

జైపూర్ ఎస్టీపీపీలో మాట్లాడుతున్న జీఎం బస్విరెడ్డి

శ్రీరాంపూర్, డిసెంబర్ 23:శ్రీరాంపూర్ ఏరియాలోని గనులు, డిపార్ట్‌మెంటుల్లో జీఎం ఆఫీస్‌లో, శనివారం సింగరేణి 1334వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జీఎం ఆఫీస్‌లో, శ్రీరాంపూర్ ప్రగతీ స్టేడియంలో జీఎం సంజీవరెడ్డి, సేవా సమితి అధ్యక్షురాలు రాధాకుమారి సింగరేణి సంస్థ జెండా విష్కరించి వేడుకలు నిర్వహించారు. శ్రీరాంపూర్ కాలనీ ప్రగతీ స్టేడియంలో సింగరేణి లోగోను ఆవిష్కరించి వేడుకలు ప్రారంభించారు. అనంతరం జీఎం సంజీవరెడ్డి, సేవా అధ్యక్షురాలు రాధాకుమారి, డీవైజీఎం అరవింద రావు, ఎస్ఓటూజీఎం రఘుకుమార్, ప్రాజెక్టు ఆఫీసర్ పురుషోత్తంరెడ్డి ప్రగతి స్టేడియంలో ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను ప్రారంభించి సందర్శించి పరిశీలించారు. అనంతరం సింగరేణి సంస్థ ఆవిర్భావ దినోత్సవాన్ని పరస్కరించుకొని జీఎం సంజీవరెడ్డి సంస్థ జెండా విష్కరించారు. కేక్ కట్ చేసి అందరికీ స్వీట్లు పంచిపెట్టారు. ఈ రాష్ట్రానికి మణిహారంగా, ఉపాధి తరువుగా సింగరేణి సంస్థ నిలుస్తున్నదని పేర్కొన్నారు. రాష్ట్రానికే కాకుండా ఇతర రాష్ట్రాలకు విద్యుత్ అందిస్తున్నదన్నారు. ఇదే స్ఫూర్తితో కార్మికులు సంస్థ ఉత్పత్తి లక్ష్యాలు సాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీవైజీఎంలు ఏవీ రెడ్డి, ఏజెంట్లు గోపాల్‌సింగ్, ఏవీ రెడ్డి, చిరంజీవు, డీవైసీఎంవో రమేష్‌బాబు, అబ్దుల్ ఖాదర్, కార్యదర్శి కొట్టె జ్యోతి, లైజన్ ఆఫీసర్ కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

**గనులు, ఓసీపీపై సింగరేణీ డే వేడుకలు**

శ్రీరాంపూర్ ఓసీపీలో ప్రాజెక్టు ఆఫీసర్ పురుషోత్తం రెడ్డి సంస్థ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేశారు. క్రైస్తవ కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. శ్రీరాంపూర్ ఆర్‌కే 7పై మేనేజర్ సాయి ప్రసాద్ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆర్‌కే 5, 5బీ గనులపై మేనేజర్ అబ్దుల్ ఖాదర్ సింగరేణి వేడుకలు నిర్వహించారు. కార్మికులకు స్వీట్లు పంచి పెట్టారు. ఆర్‌కే న్యూటెక్ గనిపై మేనేజర్ స్వామిరాజు సింగరేణి డే సందర్భంగా పతాకాన్ని ఎగుర వేసి వేడుకలు ప్రారంభించారు. ఆర్‌కే 6గనిపై సంస్థ జెండా విష్కరించి మేనేజర్ తిరుపతి, డీవైజీఎం శ్రీనివాస్‌లు ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. ఎస్ఆర్పీ 3గనిలో మేనేజర్ సంతోష్‌కుమార్, సింగరేణి పథాకాలు ఎగురవేసి సింగరేణి జన్మదినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ సింగరేణి అభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాటు పడాలని కోరారు.

**కార్మిక బిడ్డల సంఘం ఆధ్వర్యంలో..**

శ్రీరాంపూర్, డిసెంబర్ 23 : శ్రీరాంపూర్‌లో శనివారం సింగరేణి కార్మికుల బిడ్డల సంఘం నాయకులు, కార్యకర్తలు సింగరేణి ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శ్రీరాంపూర్ కాలనీలోని కార్మికుడి విగ్రహానికి రాష్ట్ర అధ్యక్షుడు ఎర్రోళ్ల నరేశ్ పూలమాల వేసి గని ప్రమాదాల మృతుల కార్మికులకు నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. కార్మికుల బిడ్డల సంఘం పోరాటంతో, తెలంగాణ తొలి సీఎం కేసీఆర్‌తో కారుణ్య ఉద్యోగాలు అమలవుతున్నాయని చెప్పారు. కార్మికులకు ఆదాయపు పన్నును వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు దూట లింగస్వామి, నాయకులు చొక్కుల మల్లేశ్, రాజేశ్, సాగి శ్రావణ్ పాల్గొన్నారు.

**యంత్ర వినియోగంలో ప్రపంచ దేశాలకు దీటుగా..**

మందమర్రి, డిసెంబర్ 23: ఉద్యోగుల శ్రమతో బొగ్గు ఉత్పత్తితో పాటు అత్యాధునిక యంత్రాల వినియోగంలో సింగరేణి సంస్థ ప్రపంచ దేశాలకు దీటుగా నిలుస్తున్నదని సింగరేణి మందమర్రి జీఎం ఏ.మనోహర్ అన్నారు. సింగరేణి ఆవిర్భావ వేడుకలను పురస్కరించుకుని ఏరియా జీఎం కార్యాలయం ఆవరణతో పాటు సింగరేణి పాఠశాల మైదానంలో జీఎం పతాకాలను ఆవిష్కరించి కేక్ కట్ చేశారు. అనంతరం వివిధ విభాగాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను జీఎం మనోహర్‌తో పాటు ఆయన సతీమణి సేవా సమితి అధ్యక్షురాలు సవితతో కలిసి ప్రారంభించారు. సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్‌లో వస్తువుల విక్రయాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్పోటూ జీఎం రాజేశ్వర్‌రెడ్డి, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యామ్‌సుందర్, హెచ్‌డీవోలు, జీఎం కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యాలను సాధిస్తున్నాం**

జైపూర్, డిసెంబర్ 23: అధికారులు, ఉద్యోగుల సహకారంతో ఉత్పత్తి లక్ష్యాలను అధిగమిస్తున్నామని సింగరేణి థర్మల్ విద్యుత్‌కేంద్రం జీఎం బస్వి రెడ్డి అన్నారు. శనివారం సింగరేణి డేను పురస్కరించుకుని అడ్మిన్ కార్యాలయం ఆవరణలో అధికారులతో కలిసి జెండా ఆవిష్కరించారు. సింగరేణి బొగ్గు ఉత్పత్తితో పాటు థర్మల్ విద్యుత్ ఉత్పత్తిలో రాణిస్తున్నట్లు తెలిపారు. అధికారులు, ఉద్యోగుల సమష్టి కృషితో లక్ష్యాలను అధిగమిస్తున్నట్లు తెలిపారు. 2016 వ సంవత్సరంలో 12 వందల మెగా వాట్ల విద్యుత్‌కేంద్రాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఈ ప్లాంటు ద్వారా ఏటా రూ.500 కోట్ల ఆదాయం సమకూరుతుందని తెలిపారు. ఇప్పటి వరకు ప్లాంటు ఏర్పాటు నుంచి 55.556 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి చేసినట్లు తెలిపారు. ఎస్టీపీపీ ఆవరణలో మరో 800 మెగా వాట్ల సూపర్ క్రిటికల్ థర్మల్ కేంద్రాన్ని ప్రారంభించేందుకు యాజమాన్యం ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. అధికారులు, కార్మికులు కలిసి మెలిసి పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఆఫ్ వోఅండ్‌ఎం జైన్‌సింగ్, అధికారులు పాల్గొన్నారు.

స్టాల్‌ను పరిశీలిస్తున్న సంజీవరెడ్డి

నృత్యం చేస్తున్న విద్యార్థినులు

సింగరేణి కార్మికుల బిడ్డల సంఘం ఆధ్వర్యంలో..

## కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల అందజేత

జైపూర్: చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి

జైపూర్, డిసెంబర్ 23: మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 89 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మేడి సునీత, ఎంపీపీ గోదారి రమాదేవి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎండీ ఫయాజ్, ప్రధాన కార్యదర్శి రిక్కుల శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్ రమేశ్ బాబు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

**మందమర్రిలో..**

మందమర్రి, డిసెంబర్ 23: మందమర్రి పట్టణంలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండల పరిధిలోని వివిధ గ్రామాలతో పాటు మందమర్రి, క్యాతనపల్లి మున్సిపాలిటీలకు చెందిన 147 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకట స్వామి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ చంద్రశేఖర్ అధ్యక్షతన వహించగా జడ్పీ చైర్ పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి, జడ్పీటీసీ సభ్యుడు వేల్పుల రవి, మండల అధ్యక్షురాలు గుర్రం మంగ, మండలంలో అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులున్నారు.

**బైరవుడికి పూజలు చేసిన ఎమ్మెల్యే**

కోటపల్లి, డిసెంబర్ 22 : ఎమ్మెల్యేగా ఎన్నికై తొలిసారి కోటపల్లి మండలానికి వచ్చిన చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ పారుపల్లి గ్రామం సమీపంలో వెలసిన భైరవుడికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ మూల రాజిరెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు గొడిశెల బాపురెడ్డి, దుర్గం వెంకటస్వామి, నీల మనోహర్, నామని లింగయ్య, తనుగుల రవి, భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

**విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి**

చెన్నూర్ రూరల్, డిసెంబర్ 23: విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. చెన్నూర్ మండలంలోని సోమన్‌పల్లిలో నూతనంగా నిర్మించిన పాఠశాల గదులలో ఐటీడీఏ ప్రైమరీ పాఠశాలను ప్రారంభించారు. విద్యార్థులకు స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. అనంతరం లక్ష్మీపూర్‌లో ధాన్యం కొనుగోలు సెంటర్‌ను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా జడ్పీ ఉపాధ్యక్షుడు మూల రాజిరెడ్డి, సర్పంచ్ బీమిని శారద, తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ కానుకల పంపిణీ

బెల్లంపల్లి : క్రిస్మస్ కానుకలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే గడ్డం వినోద్

బెల్లంపల్లి, డిసెంబర్ 23: క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని కిస్మస్ కానుకలను ఎమ్మెల్యే గడ్డం వినోద్ క్రైస్తవులకు అందజేశారు. పట్టణంలోని సీఎస్ఐ చర్చిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో క్రైస్తవులకు అందజేశారు. అంతకు ముందు ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని సుభాష్ నగర్‌లోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మత్తమారి సూరిబాబు, ముచ్చర్ల మల్లయ్య, చిలుముల శంకర్, చిన్న రాజం, మునిమంద రమేశ్, ఎనగందుల వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

**బాధిత కుటుంబాన్ని ఆదుకుంటాం**

కన్నెపల్లి, డిసెంబర్ 23 : మండలంలోని మెట్‌పల్లి గ్రామానికి చెందిన మోర్ల భీమయ్య కుటుంబాన్ని ఆదుకుంటామని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ తెలిపారు. శుక్రవారం మొండయ్యకు చెందిన రెండు ఇండ్లు అగ్ని ప్రమాదంలో కాలిపోయి భారీగా ఆస్తినష్టం జరగగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శనివారం భీమయ్య కుటుంబాన్ని పరామర్శించారు. తక్షణ సహాయం కింద రూ. 10 వేలను అందజేశారు. బాధిత వివరాలను అందజేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రామాంజనేయ, వైస్ ఎంపీపీ రాకేశ్‌శర్మ, నాయకులు శ్రీనివాస్, చంద్రయ్య తదితరులు ఉన్నారు.

**క్రిస్మస్ కానుకలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి**

చెన్నూర్, డిసెంబర్ 23: ప్రభుత్వం అందజేసే క్రిస్మస్ కానుకలను ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పంపిణీ చేశారు. చెన్నూర్‌లోని మైనార్టీ ఫంక్షన్ హాల్‌లో శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ మంత్రి బాపు, జడ్పీటీసీ మోతె తిరుపతి, మున్సిపాలిటీ చైర్‌పర్సన్ అర్చనాగిల్డా, వైస్ చైర్మన్ నవాజొద్దీన్, కౌన్సిలర్లు రేవెల్లి మహేశ్, జోడు శంకర్, పోగుల సతీశ్, జగన్నాథుల శ్రీనివాస్, దోమకొండ అనిల్, వేల్పుల సుధాకర్, కో-ఆప్షన్ సభ్యుడు కేవీఎం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

**క్రిస్మస్ సంబురాలు**

మంచిర్యాల అర్బన్, డిసెంబర్ 23 : పట్టణంలోని ఆల్ఫోర్స్ ఇంటర్నేషనల్ పాఠశాలలో శని వారం ముందస్తు క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబురాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ స్రవంతి, వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**మందమర్రిలో..**

మందమర్రి, డిసెంబర్ 23: మందమర్రి మండలం గద్దరాగడిలోని గ్రీన్‌వుడ్ పాఠశాలలో శనివారం ముందస్తు క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. విద్యార్థులు వివిధ వేషధారణలతో ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ చంద్రమోహన్, అయూబ్, అకాడమిక్ కోఆర్డినేటర్ ఫరీదా, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**కోటపల్లిలో..**

కోటపల్లి, డిసెంబర్ 22 : కోటపల్లి మండలంలోని శివరాంపల్లి ప్రాథమిక పాఠశాలలో క్రిస్మస్ వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మణ్ గౌడ్, ఎంపీటీసీ మారిశెట్టి తిరుపతి, పాఠశాల హెచ్ఎం ఝాన్సీ జయకుమారి, సీఆర్పీ దుర్గం గణపతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వైభవంగా ముక్కోటి వైకుంఠ ఏకాదశి

- ఉత్తర ద్వార దర్శనం చేసుకున్న భక్తులు

మంచిర్యాల ఏసీసీ : విశ్వనాథ స్వామి ఆలయంలో దర్శనం కోసం బారులు తీరిన భక్తులు

దండేపల్లి : గూడెం శ్రీసత్యనారాయణస్వామి ఆలయంలో వైకుంఠద్వారం వద్ద దర్శనం

మంచిర్యాల ఏసీసీ, డిసెంబర్ 23 : ముక్కోటి వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వారం గుండా విష్ణుమూర్తి స్వామి వారిని దర్శించుకోవడానికి భక్తులు తెల్లవారు జామున నుంచే బారులు తీరారు. మంచిర్యాల విశ్వనాథ స్వామి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు రాజకుమారి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి ముక్త రవి, ఆలయ ప్రధాన అర్చకుడు భట్టాచార్యులు, వామనభట్ల నరహరిశర్మ పాల్గొన్నారు.

**హాజీపూర్, డిసెంబర్ 23 :** మండలంలో గుడిపేటలోని 13వ ప్రత్యేక తెలంగాణ పోలీస్ బెటాలియన్ ఎదురుగా ఉన్న గోవింద క్షేత్రంలో స్వామి వారిని ఉత్తర ద్వారం భక్తులు దర్శించుకున్నారు. జడ్పీ సీఈవో నరేందర్, పోలీస్ బెటాలియన్ అడిషనల్ కమాండెంట్ రఘునాథ్ చౌహాన్ శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు.

**చెన్నూర్ టౌన్, డిసెంబర్ 23 :** చెన్నూర్‌లో జగన్నాథ ఆలయంలో ప్రధాన అర్చకులు దామెర మోహనాచారి, అనీలాచారి ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో భక్తులు వైకుంఠ ద్వార దర్శనం చేసుకున్నారు.

**మందమర్రి, డిసెంబర్ 23:** మందమర్రి పట్టణంలోని వేంకటేశ్వర, హరిహర పంచముఖి ఆంజనేయ ఆలయాలతో పాటు పలు ఆలయాల్లో భక్తులు ఉత్తర ద్వారం నుంచి దర్శనం చేసుకున్నారు మంచిర్యాల జడ్పీ చైర్మన్ నల్లాల భాగ్యలక్ష్మి కుటుంబ సభ్యులు, సింగరేణి మందమర్రి జీఎం ఏ.మనోహర్ సవిత దంపతులు ప్రత్యేక పూజలు చేశారు.

**రామకృష్ణాపూర్, డిసెంబర్ 23:** ముక్కోటి ఏకాదశి, గీతా జయంతిని పురస్కరించుకొని రామకృష్ణాపూర్ పట్టణంలోని సీ 2 క్వార్టర్స్ కాలనీలో గల శ్రీమురళీ కృష్ణ (గీతా మందిర్) ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గీతా హవన యజ్ఞం నిర్వహించారు.

**తాండూర్, డిసెంబర్ 23 :** మాదారం టౌన్‌షిప్ కోదండరామాలయంలో ఉత్తర ద్వార దర్శనాన్ని భక్తులకు కల్పించారు.

**కన్నెపల్లి, డిసెంబర్ 23 :** కన్నెపల్లి మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయంలో ఉత్తర ద్వార దర్శనం ద్వారా భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. వివిధ గ్రామాల్లోని ఆలయాల్లో భక్తుల సందడి నెలకొన్నది.

**దండేపల్లి, డిసెంబర్ 23 :** దండేపల్లి మండలంలోని గూడెం శ్రీసత్యనారాయణస్వామి ఆలయంలో శనివారం వైకుంఠ ఏకాదశిని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉత్తరద్వారం నుంచి భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. 136 మంది భక్తులు సత్యనారాయణస్వామి వ్రతాలు గూడెం గుట్ట ప్రాంతం రద్దీగా కనిపించింది. అయ్యప్ప ఆలయంలో వైకుంఠ ద్వారం వద్ద దర్శనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్, అర్చకులు, వేదపండితులు, సిబ్బంది ఉన్నారు.

**జన్నారం, డిసెంబర్ 23 :** గీత మందిర్‌త 49వ వార్షికోత్సవం సందర్భంగా మండలంలోని రోటిగూడ గ్రామంలోని గీత మందిరంలో శనివారం 27 హోమగుండములతో 108 మంది దంపతులతో మౌనస్వామి అద్వర్యంలో సంపూర్ణగీత హోమయజ్ఞనంను నిర్వహించారు. అనంతరం మాదాడి హరిత పూర్ణచందర్‌రావు ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మలుక లక్ష్మణ్, కొంతం శంకరయ్య, పూర్ణచందర్‌రావు, వివిధ జిల్లాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.

**సీసీసీ నస్పూర్, డిసెంబర్ 23:** నస్పూర్ గోదావరికాలనీ షిర్కెలోని శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో అర్చకులు సముద్రాల లక్ష్మణాచార్యులు ఆధ్వర్యంలో పూజారులు రమణాచార్యులు, నరేశ్‌చార్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, జెట్ వికాసతరంగిణి సభ్యులు పాల్గొన్నారు.

**వైభవంగా వైకుంట ఏకాదశి వేడుక**

లక్షెట్టిపేట, డిసెంబర్ 23: పట్టణ మున్సిపాలిటీలోని ఇటిక్యాల శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో అర్చకుడు శ్రీగొల్లపల్లి రామానంద స్వామి చారి, శ్రీధరాచారి ఆధ్వర్యంలో భక్తులు పూజలు చేశారు.

చెన్నూర్‌టౌన్ : జగన్నాథాలయంలో..

తాండూర్ : మాదారం కోదండ రామాలయంలో..

## సెక్యూరిటీ గార్డుల ఆందోళన

కోటపల్లి, డిసెంబర్ 22 : కోటపల్లి మండలంలోని దేవులవాడ పంప్ హౌస్ వద్ద సెక్యూరిటీ గార్డ్‌లు నిర్వహిస్తున్నారు. జైపూర్ సింగరేణి పవర్ ప్లాంట్‌కు నీటిని సరఫరా చేసేందుకు నిర్మించిన పైప్ లైన్, విద్యుత్ లైన్‌లో తమ భూములు పోగా తమకు ఉద్యోగాలు కల్పించిందని వివరించారు. తమను జైపూర్ పవర్ ప్లాంట్‌లో పని చేయాలని పవన్ మెహ్ కంపెనీ ఒత్తిడి చేస్తోందని, తమకు స్థానికంగానే ఉద్యోగాలు కల్పించాలని పంప్‌హౌస్ సెక్యూరిటీ గార్డ్స్ మధూకర్, రాజ మల్లు, సందీప్, శేఖర్, సుమంత్, ప్రశాంత్, శేఖర్ కోరుతున్నారు.

## మాస్కులు పంపిణీ

కాసిపేట, డిసెంబర్ 23 : కాసిపేట మండల కేంద్రంలోని ముత్యంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం సఖీ లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు, ఉపాధ్యాయురాలు బండ శాంకరి ఆధ్వర్యంలో విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, సిబ్బందికి మాస్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పల్లె కృష్ణ గోపాల్ రావు, మాదవి లత, అర్చన, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఖోఖో పోటీల్లో ప్రతిభ

తాండూర్, డిసెంబర్ 23 : రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఖోఖో పోటీలలో రేచిని ఉన్నత పాఠశాల విద్యార్థులు బంగారు పతకాలు సాధించినట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు పాశం శ్రీనివాస్ తెలిపారు. ఈ నెల 20, 21, 22 తేదీల్లో ఆసిఫాబాద్ జిల్లాలో జరిగిన అండర్-14 ఎస్‌జీఎఫ్ రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీల్లో ఉమ్మడి ఆదిలాబాద్ జట్టు తరపున పాల్గొన్న విద్యార్థులు ఎం హర్షిత 7వ తరగతి, కే వెంకటేశ్ 7వ తరగతి బాలికల, బాలుర విభాగంలో ప్రథమ స్థానం సాధించి బంగారు పతకాలు పొందారని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం ప్రదీప్, ఎస్‌జీఎఫ్ జిల్లా సెక్రటరీ పరిమళ, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు, యూత్, సిబ్బంది అభినందించారు.

## కవితలు పంపించాలి

మంచిర్యాల ఏసీసీ, డిసెంబర్ 24: నేటి విద్యార్థులు 'రేపటి నైతిక సమాజం (ఆదర్శ) విలువలు' అనే అంశంపై సొంత కవితలను (25 లైన్లకు మించకుండా) పంపేందుకు జనవరి 31 వరకు గడువు పెంచినట్లు కవి డా.తుమ్మల మల్లారెడ్డి శనివారం ప్రకటనలో తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి వారి ఉత్తమ కవితలకు గాను రెండు వేలు, పదిహేను వందలు, ఐదు వందల రూపాయల విలువగల బహుమతులను అందిస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, వివరాలకు 9948657937 నంబర్‌కు సంప్రదించాలని కోరారు.

## దుప్పట్లు పంపిణీ

లక్షెట్టిపేట, డిసెంబర్ 23: మండలంలోని వెంకట్రావుపేటలో న్యూలైఫ్ ప్రేయర్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం నిరుపేదల వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. హైదరాబాద్‌కు చెందిన ప్రముఖుడు ఎంకే థియోడర్మ్ కుటుంబ సభ్యుల సహకారంతో సుమారు 40మంది నిరుపేదల వృద్ధులకు దుప్పట్లు అందజేసినట్లు సొసైటీ అధ్యక్షుడు బొడ్డు రవి జోసెఫ్ తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీ బత్తుల సత్తయ్య, జూల స్వామి, గంగాదర్, రేగుంట స్వామి, చరణ్‌తేజ, సునీల్ కుమార్ తదితరులున్నారు.

## స్వీప్ క్రేతాన్‌లో విద్యార్థుల ప్రతిభ

పేర హరీశ్

వడై విజయ్

లక్షెట్టిపేట, డిసెంబర్ 23: ఎన్నికల కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వీప్ క్రేతాన్ పోటీల్లో లక్షెట్టిపేట ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థులు పేర హరీశ్, వడై విజయ్ రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జైకిషన్ ఓజా శనివారం ప్రకటనలో తెలిపారు. వీడియో మేకింగ్ పోటీల్లో ఫేజ్ వన్‌లో రాష్ట్రస్థాయిలో హరీశ్ మొదటి స్థానంలో నిలిచి రూ.20వేల నగదు బహుమతి సాదించగా, ఫేజ్ టులో విజయ్ ప్రథమ స్థానం పొంది రూ.10 వేలు నగదు బహుమతి పొందారన్నారు. విద్యార్థులను రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ కళాశాల సిబ్బంది, తోటి విద్యార్థులు అభినందించారు.

## పన్నులు చెల్లించాలి

వేమనపల్లి, డిసెంబర్ 23 : మండలంలోని అన్ని గ్రామాల్లో ఇంటి పన్నులను చెల్లించాలని ప్రజలను ఎంపీవో బాపురావు కోరారు. వంద శాతం ఇంటి పన్నులను వసూలు చేయాలని కార్యదర్శులకు సూచించారు.

## సింగరేణి

## సింగరేణిలో పదేళ్లలో 20 వేల ఉద్యోగాలు కల్పించించి కేసీఆరే : టీబీజీకేఎస్

శ్రీరాంపూర్, డిసెంబర్ 23 : తెలంగాణ సాధించుకున్న కార్మికులకు కేసీఆర్ ప్రభుత్వంలో 20 వేల ఉద్యోగాలు కల్పించారని టీబీజీకేఎస్ కేంద్ర ఉపాధ్యక్షుడు డీ అన్నయ్య, మంద మల్లారెడ్డి, కేంద్ర చర్చల ప్రతినిధి ఏనుగు రవీందరెడ్డి పేర్కొన్నారు. శనివారం శ్రీరాంపూర్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఏరియా చర్చల ప్రతినిధి పెట్టం లక్ష్మణ్, బ్రాంచ్ కార్యదర్శులు పానగంటి సత్తయ్య, భూపతి అశోక్, రత్నాకర్‌రెడ్డితో కలిసి మాట్లాడారు. సింగరేణిలో 40 వేల కార్మికుల్లో కేసీఆర్ కల్పించిన ఉద్యోగ యువ కార్మికులే 20 వేల మంది ఉన్నారని తెలిపారు. వారంతా ఈ రోజు కేసీఆర్ తెలంగాణ ప్రభుత్వంలో ఉద్యోగాలు పొందినవారేనని చెప్పారు. యువ కార్మికులు ఆత్మ సాక్షిగా బాణం గుర్తుకు ఓటు వేసి కేసీఆర్‌కు కృతజ్ఞత చాటుకోవాలని కోరారు. 60 హక్కులు కల్పించిన టీబీజీకేఎస్‌ను గెలిపించాలని కార్మిక వర్గాన్ని కోరారు. యూనియన్‌లో యువ నాయకత్వాన్ని ఎమ్మెల్సీ, యూనియన్ గౌరవ అధ్యక్షురాలు స్వాగతిస్తున్నదన్నారు. అందుకే అందరినీ రాజీనామా చేయించినట్లు తెలిపారు. 2003లో సింగరేణిలో కాంట్రాక్టీకరణ, ప్రైవేటీకరణ జరిగితే కాంగ్రెస్, సీపీఐ పార్టీలు ఆ నాడు అడ్డుకోలేదని ఆరోపించారు. గనుల ప్రైవేటీకరణ